కర్నూలు । నంద్యాల
వార్త
15 మార్చి 2023 బుధవారం పేజీలు 4





# చిన్నారుల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోండి : జిల్లా కలెక్టరు



**నంద్యాల, మార్చి 14, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో రక్తహీనత గురించి మెరుగైన చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని ఏపీ మోడల్‌స్కూల్‌లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత ్సవం సందర్భంగా అల్‌బెండజోల్ మా త్రలను విద్యార్థిని విద్యార్థులకు పంపిణి చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టరు, డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.వెంకటరమణ, జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ విద్యార్థుల్లో రక్తహీనతలు గుర్తించడంతో పాటు కంటిచూపు, చెవులు, చేవిలో చీము కారుట, దంత సంరక్షణ సంబంధించిన ఆరోగ్యపరీక్షలను మెడికల్ వైద్యసిబ్బంది ఎప్పటికప్పుడు పరీక్షించాలని అదేశించారు. జిల్లాలో 3,99,942 మంది పిల్లలందరికి నులిపురుగుల నివారణకు ఆల్‌బెండజోల్ మాత్రలను మింగించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెను ప్రకారం జగనన్న గోరుముద్ద మధ్యాహ్నభోజన పథకాన్ని పటిష్టంగా అమలుచేసి పోషకాలతో కూడిన ఐరన్ మూలకాలు అధికంగా ఉన్న ఆహారపదార్ధాలను విద్యార్థులకు సరఫరా చేయాలని విద్యాశాఖాధికారులను కలెక్టరు అదేశించారు. కడుపులో నులిపురుగులు వాటి గుడ్లవల్ల విద్యార్థుల్లో రక్తహీనత సమస్యలు వస్తాయని ఈసమస్యలుంటే చదువులో ఏకాగ్రత లోపిస్తుందన్నారు. అయాసం, నీరసం, ఆకలి మందగించడం, ముఖం పాలిపోయినట్లు కనబడడం, కళ్లు, నాలుక, చేతిగోర్లు, అరచేతులు తెల్లగామారడం జరుగు తుందన్నారు. ఈమాత్ర 400 మి.గ్రా. ప్రతి అరునెలల కోకసారి వేసుకోవాలని సూచించారు. గైర్హాజరైన విద్యార్థులకు ఈనెల 18న తిరిగి వేయాలని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా కో-ఆర్డినేటర్ డా.ఎన్ కాంతారావు నాయక్, మున్సిపల్‌హెల్త్ అఫీసర్ డా.అంకిరెడ్డి, డా.వినయ్, ప్రిన్సిపాల్ పర్వాన, వైసీపీ నాయకులు చంద్రశేఖర్ ఆరోగ్య సిబ్బంది, మల్లిఖార్జున, వెంకటరమణ, వీరన ్న తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో..
# యువకుడు దుర్మరణం

**గూడూరు,మార్చి 14, ప్రభాతవార్త ః** కె.నాగలాపురం పోలీస్ స్టేషన్ పరిధలోని సల్కాపురం గ్రామం దగ్గర మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వెంకటేశ్వర్లు (29) అనే యువకుడు దుర్మరణం చెందాడు. ప్రమాదంలో మృతి చెందిన వెంకటేశ్వర్లు స్వగ్రామం నాగలదిన్నే గ్రామానికి చెందిన వాడు. స్వంత పనిమీద మీద కర్నూలకు మోటార్ సైకిల్‌పై కర్నూలుకు బయల్దేరాడు. సల్కాపురం గ్రామం దగ్గర మోటార్ సైకిల్ ముందు పోతున్న ఐసర్ వాహనాన్ని ఢీకొట్టడంతో వెంకటేశ్వర్లు రోడ్డు పక్కన పడ్డాడు. అదే మార్గాన కర్నూలు నుంచి ఎమ్మిగనూరు వైపు వెళ్తున్న లారీ వెంకటేశ్వర్లుపై ఎక్కింది. దీంతో అతను అక్కడిక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కె.నాగలాపురం పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం పోలీసలు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.







నగరంలోని చెన్నమ్మ సర్కిల్ సమీపంలో ఉన్న చింతలముని గణిగుంతల నగర్‌లో జంట హత్యల సంఘటన కలకలం రేపింది. శ్రావణ్ కుమార్ తెలంగాణ వనపర్తికి చెందిన వధువు రుక్మిణితో మార్చి 1వ తేదిన పెద్దల సమక్షంలో వివాహం జరిపించారు. చిన్నపాటి సమస్యతో హైదరాబాద్ లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో శ్రావణ్ కుమార్ శస్త్రచికిత్స చేయించుచున్నాడు. ఈ నేపథ్యంలో అత్త రమాదేవి మామ వెంకటేశ్వర్లు హైదరాబాద్‌లోని అల్లుడుని చూసేందుకు వెళ్లి.. ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ కావడంతో అతన్ని తీసుకుని కర్నూలులోని వరుడి గృహానికి చేరుకున్నారు. అయితే గృహంలో జరిగిన తగాదాలో భర్త శ్రావణ్ కుమార్ తండ్రి హరి ప్రసాద్‌లు కలిసి రుక్మిణి రమాదేవి వెంకటేశ్వర్లు పై కత్తితో దాడి చేసి పరారి అయ్యారు. దాడిలో రుక్మిణి (25) రమాదేవి(45)లు అక్కడికక్కడే మృతి చెందారు.తండ్రి వెంకటేశ్వర్లు ప్రాణాపాయ స్థితిలో ఉండగా చికిత్స నిమిత్తం స్థానికు ప్రభుత్వ సర్వజన వైద్యాశాలకు తరలించారు.

కర్నూలు క్రైమ్, ప్రభాతవార్త ః

- నవ వధువు,వధువు తల్లి హత్యలు..
- వధువు తండ్రికి కత్తి పోట్లు విషమం..
- పెళ్లైయిన 14 రోజులకే పరలోకానికి..!
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన డిఎస్పీసిఐలు,ఎస్సైలు

• వివరాలు 2లో



## కాళ్లపారాణి ఆరకముందే..
# కడతేర్చిన భర్త..!

## నేటి నుంచి
# ఇంటర్ పరీక్షలు

- హాల్‌టిక్కెట్లు నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
- ప్రిన్సిపాల్ సంతకం అవసరం లేదు



2లో

**నంద్యాల విద్య, మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయిలో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత ్సర థియరీ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 4 వరకు జరిగే ఈ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. కొన్ని ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు ఫీజులు చెల్లిస్తేనే హాల్‌టిక్కెట్లు ఇస్తామన్న నిబంధనలు విధించడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని గమనించిన ఇంటర్ విద్యాశాఖ కార్యదర్శి శేషగిరిబాబు, కడప ఆర్జేడి రవిలు ప్రతే ్యక ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు ఇంటర్ పరీక్షలకు హాల్‌టిక్కెట్లను పబ్లిక్ డోమైన్‌లో ఉంచడమైందని ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు. మొదటి సంవత ్సరం చదువుతున్న విద్యార్థులు వారి ఎస్ఎస్‌సి హాల్‌టిక్కెట్ నంబరును ఉపయోగించి హాల్‌టిక్కెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మొదటి సంవత ్సరం హాల్‌టిక్కెట్ నంబరును ఉపయోగించి డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని కల్పించారు. హాల్‌టిక్కెట్‌లో ఫోటోలు, సంతకాలు, ఇతర సవరణల అవసరమైన విద్యార్థులు వారి కళాశాల ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లి సరిచేయించుకోవాలి. డౌన్‌లోడ్ చేసుకున్న హాల్‌టిక్కెట్లపై ప్రిన్సిపాల్ సంతకం ఉండాల్సిన అవసరం లేదు. ఇప్పటికే పరీక్షల అధికారులతో సమావేశాలు పూర్తిచేసి పరీక్ష ప్రశ్నపత్రాలు..

# కౌంటింగ్ ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించండి

**: శిక్షణా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డి**

**కర్నూలు, మార్చి 14, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి నిర్వహించే కౌంటింగ్ ప్రక్రియ లో పొరపాట్లు జరగకుండ సమర్థవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఎస్. రామసుందర్ రెడ్డి కౌంటింగ్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం నగరంలోని చాణిక్యపురి కాలనీ లోని ఉద్యానభవన్ నందు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన కౌంటింగ్ సిబ్బందికి జరిగిన రెండవ విడత శిక్షణా కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి మరియు సంయుక్త కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ, పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం వారి ఎన్నికల నియమావళి పై రూపొందించిన మాన్యువల్ ను క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకొని పూర్తి అవగాహనను ఏర్పరుచుకోవాలని కౌంటింగ్ సిబ్బందికి చూచించారు, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 6 పోలింగ్ కేంద్రాల ద్వారా ఈ నెల 13 వ తేదీ సోమవారం ఎన్నికలు నిర్వహించడం జరిగిందని ఇందుకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ ను కర్నూలు నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ కి సంబంధించి ప్రతి అభ్యర్థి ఒక కౌంటింగ్ ఏజెంట్ ని



నియమించుకోవచ్చన్నారు..కౌంటింగ్ సిబ్బంది కౌంటింగ్ సమయంలో వాలిడ్ మరియు ఇన్ వాలిడ్ బ్యాలెట్ పేపర్ ను జాగ్రత్తగా గమనించి కౌంటింగ్ నిర్వహించాలని ఆదేశించారు. జడ్పీ సీఈవో మరియు మాస్టర్ ట్రైనర్ నాసర రెడ్డి మాట్లాడుతూ శాసనమండలి ఓట్ల లెక్కింపు ప్రక్రియ కు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటే షన్ ద్వారా అవగాహన కల్పిస్తూ స్థానిక సంస్థల ఓట్ల లెక్కింపు కు ఏర్పా టు చేసిన ప్రతి టేబు ల్ కు సిబ్బంది ఉంటారని, కౌంటింగ్ పర్సనల్స్ కౌంటింగ్ కేంద్రంలోనికి పెన్ను ను తీసుకొని వెళ్ళడానికిఅనుమతి లేదని తెలిపారు.. ఓట్ల లెక్కింపులో భాగంగా ప్రాధమికం గా మొదట పోస్టల్ బ్యాలెట్ అనంతరం బ్యాలెట్ పేపర్లను కట్టగా కట్టి పోలింగ్ స్టేషన్ ల వారీ గా ట్రేలో వెయ్యాలని తరు వాత పోస్టల్ బ్యాలె ట్ పేపర్లు మరియు పోలింగ్ స్టేషన్స్ వారీ గా కట్టలు కట్టిన బ్యాలెట్ పేపర్లు ను మొత్తం కలిపి అభ్యర్థుల వారీగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందన్నారు. కౌంటింగ్ మాన్యు వల్ లోని ప్రతి లైన్ ను క్షుణ్ణంగా చదివి కౌంటింగ్ పర్సనల్స్ అర్థం చేసుకోవాలని తెలిపారు.. ఎన్నికల కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎవడబ్బ సొమ్మని..
# ఒక్క సంచి ఇవ్వలేదు

**- రైతులతో విచారణ చేపట్టిన వెలుగు సిబ్బంది**

**మిడుతూరు, మార్చి14, ప్రభాతవార్త :** రైతులు ఎంతో కష్టపడి పండించిన పంటను విక్రయించడానికి ప్రభుత్వం అందించిన గోనె సంచులను ఎవడబ్బ సొమ్మని ఒక్క సంచి కూడా ఇవ్వలేదంటూ వెలుగు సీసీల విచారణలో రైతులు తమ ఆక్రోసాన్ని వెళ్లగక్కారు. మండలంలోని తలముడిపి గ్రామంలో మంగళవారం డీపీఎం దానం ఆధ్వర్యంలో వెలుగు సీసీలు రెండు బృందాలు గోనె సంచుల గోల్‌మాల్ గూడు పుఠాణీపై.. రైతులతో విచారణ చేపట్టారు. రైతులు జాబితా తీసుకున్న సీసీలు రైతుల వద్దకు వెళ్లి 2020-21 సంవత్సరంలో ప్రభుత్వం నుంచి మండల ఐక్యసంఘం ద్వారా గోనె సంచులు అందాయా లేదా అని విచారించగా నాకు అందాల్సిన సంచుల్లో కొన్ని సంచులు ఇచ్చారని, మిగిలిన సంచులు ఇవ్వలేదని రైతులు చెప్పగా, చాలా వరకు రైతులు తమకు ఎలాంటి గోనె సంచులు అందలేదని విచారణ అధికారులకు వెల్లడించారు. ఈ సందర్భంగా డీపీఎం దానం మాట్లాడుతూ తలముడిపి గ్రామ పరిధిలో 154 మంది రైతులను విచారించాల్సి ఉండగా రాత్రి పొద్దుపోయే వరకు మా సిబ్బంది 101 మంది రైతులను విచారించారన్నారు. ఈ విచారణలో గోనె సంచులు అందిన వారు ఇంకా సంచులు అందనివారు షేర్ల జాబితా గుర్తించాల్సి ఉందన్నారు. మిగిలిన 53 మంది రైతులను విచారించాక సంచులు తీసుకున్న వారి పేర్లు, తీసుకుని వారి పేర్ల జాబితా తయారు చేస్తామన్నారు. బుధవారం కూడా తమ సిబ్బంది సంచుల వ్యవహారంపై రైతులతలో విచారణ కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఏపీఎం సుబ్బయ్య, వెలుగు సీసీలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీస్వామిఅమ్మవార్ల సేవలో..
## విశాఖ శ్రీశారదాపీఠ ఉత్తరపీఠాధిపతి

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి14,ప్రభాతవార్త :** విశాఖ శ్రీశారదా పీఠం ఉత్తర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీస్వామి వారు మంగళవారంనాడు ఆలయాన్ని సందర్శించి శ్రీస్వామి అమ్మవార్లను సేవించారు.ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న పీఠాధిపతికి ఆలయ రాజగోపురం వద్ద దేవస్థాణం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న,ఉభయ దేవాలయాల ప్రధానార్చుకులు, వేదపండింతులు,దేవస్థానం ఆస్థాన సిధ్దాంతి పండిత బుట్టే వీరభద్రదైవజ్ఞ,పలువురు అదికారులు సంప్రదాయబద్దంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.తరువాత పీఠాధిపతులు స్వామివారికి అబిషేకాన్ని జరిపించుకున్నారు.అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు.ఆ తరువాత అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో ఉత్తరాధికారి గౌరవార్ధం దేవస్థానం వేదగోష్టిని నిర్వహించి వారిని సత్కరించారు.



# బాలల ఆరోగ్యం దేశానికి సౌభాగ్యం

**: విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ : జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు**

**కర్నూలు, మార్చి 14, ప్రభాతవార్త :** బాలల ఆరోగ్యం దేశానికి సౌభాగ్యమని అందుకుగాను చిన్నారులు చిన్న నాటి నుంచి ఆరోగ్య సూత్రాలు పాటించాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు పేర్కొన్నారు.మంగళవారం నగరంలోని ఇందిరాగాంధీ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ అల్బెండజోల్ మాత్రల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నిర్మూలన సందర్భంగా ప్రబుత్వం ప్రతి ఆరు నెలలకు ఒక సారి 1సం. నుండి 19 సం.ల వయసున్న అందరు పిల్లలకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలను తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ తరఫున అల్బెండజోల్ మాత్రలను అన్ని ప్రబుత్వ, ప్రైవేటు స్కూలు మరియు ఇంటర్మీడియేట్ చదువుతున్నా, స్కూల్లో లేకపోయినా పిల్లలందరికీ మాత్రలను వేయడం కోసం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. దేశం మొత్తం ఒకేరోజు అల్బెండజోల్ మాత్రలను పిల్లలకు పంపిణీ జరిగిందని, 14వ తేదిన ఎవరైనా పిల్లలు మిస్ అయితే వారికి మళ్ళీ ఈనెల 18వ తేదీన అల్బెండజోల్ మాత్రలను వేయడం జరుగుతుందన్నారు. బహిరంగ ప్రదేశాలలో ఆడుకునేటప్పుడు, పాదరక్షలు లేకుండా తిరగడం ద్వారా చర్మం నుంచి కూడా లార్వా లోపలికి ప్రవేశించే అవకాశం ఉంటుందన్నారు. అందుకుగాను భోజనానికి ముందు, తరువాత 20 సెకన్ల చొప్పున చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, దీనితో చాలా వరకు నులిపురుగులు నివారణ తగ్గిపోతుందన్నారు. నులిపురుగులు ఉండడం వల్ల చదువులో శ్రద్ధ తక్కువగా ఉండడమే కాక శరీరంలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, వికారం, విరోచనాలు, బరువు తగ్గడంతో పాటు అనేక రకాల అనారోగ్య సమస్యలు కూడా వస్తాయన్నారు. విద్యార్థులు ఈ మాత్రలు తీసుకోవడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్



నగరంలోని ఇందిరాగాంధీ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ ముందుగా మాత్ర తను వేసుకొని తదనంతరం చిన్నారులకు మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఓ డాక్టర్ రామ గిడ్డయ్య, డిఐఓ వై.ప్రవీణ్ కుమార్, ఆర్బిఎస్కె కోఆర్డినేటర్ పి.హేమలత, మెడికల్ ఆఫీసర్లు మాధవి, జి.సృజన, డెమో చంద్రశేఖర్ రెడ్డి, డిప్యూటీ డెమో శ్రీనివాసులు, ఆర్బిఎస్కె సిబ్బంది ఇర్ఫాన్ బాషా, పాఠశాల ఇంఛార్జి ప్రధాన ఉపాధ్యాయుడు శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మందులు అమ్మకదారునిపై చర్యలేవి..?

- ఇంతకు ఆ మందు ల్యాబ్ 'రిపోర్ట్' వచ్చిందా లేదా..?
- సీజ్ చేసిన మందులు ఎక్కడున్నాయి
- సీజ్ చేసినా..వ్యాపారం కొనసాగుతుందా..?
- రైతన్నలు దళారి చేతుల్లో అడుగడుగునా మోసపోతున్నారు..



(ఫైల్)

**ఆదోని రూరల్,మార్చి 14,ప్రభాతవార్త :** రైతులు వర్షాన్ని నమ్ముకుని పంట సాగు చేస్తున్నారు. నాట్లు సమయంలో నకిలీ విత్తనాల బెడద,పంట కాపు సమయంలో నకిలీ మందుల బెడద, మరోవైపు సకాలంలో వర్షాలు రాక అతివృష్టి..అనావృష్టి..వల్ల నష్టపోవాల్సిన దుస్థితి పంట దిగుబడి వచ్చిన సమయంలో గిట్టుబాటు ధర దొరకక అప్పుల ఊబిలో ఇరుక్కుంటూ పంట సాగు చేస్తున్నారు. పంటసాగు సమయంలో పంట దిగుబడి బాగా రావాలనే ఉద్దేశంతో వేలకు వేలు పెట్టుబడులు పెట్టి క్రిమిసంహారక మందులు సేంద్రీయ ఎరువులను అధిక మోతాదులో పొలాలకు వేసి అప్పుల పాలవుతున్నారు. అధిక దిగుబడి కోసం ఖర్చులు సైతం లెక్కచేయక అప్పు తెచ్చి పంట సాగు చేస్తున్నారు. పంట కాపు సమయంలో క్రిమిసంహారక పురుగులు కంట్రోల్ కావనే కావనే ఉద్దేశ్యంతో వేలకు వేలు అప్పులు చేసి క్రిమిసంహారక మందులు పిచికారి చేస్తున్నారు. ఇటీవల కాలంలో కొత్తగా తెలంగాణ బయోమందు పిచికారి చేస్తే పురుగు కంట్రోల్ అయి మొక్క బాగా ఎదుగుదల వచ్చి అధిక మోతాదులో పంటలు దిగుబడులు వస్తాయనే ఉద్దేశ్యంతో రాష్ట్రం దాటి తెలంగాణ రాష్ట్రంలో బయో మందులను తెచ్చి పిచికారి చేశారు. కొందరు అక్కడికి పోలేని వారు స్థానికంగానే అధిక ధరలకు కొనుగోలు చేశారు. ఇలాంటి రైతులను ఆసరాగా చేసుకున్న కొందరి దళారులు తెలంగాణ నుంచి బయో మందులు ఎలాంటి బిల్లులు లేకుండా తెప్పించి అధిక ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకున్నారు. అలాంటి దళారులపై గత ఏడాది వ్యవసాయాధికారులు దాడులు నిర్వహించారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని పెసలబండ గ్రామంలో వెంకట్రావు అనే వ్యాపారస్తుడు ఎలాంటి బిల్లులు లేకుండ బయోమందులను విక్రయిస్తుండగా ఏడిఏ గిరీష్,ఏఓ పాపిరెడ్డిలు గత ఏడాది డిసెంబరు 12న దాడులు నిర్వహించి పట్టుకోవడం జరిగింది. వారిపై స్టేషన్‌లో ఫిర్యాదు చేసి మిగిలిన మందులను సీజ్ చేయడం జరిగింది. మందులు సీజ్ చేసిన అనంతరం వ్యవసాయ అధికారులు బయో మందు శాంపుల్స్‌లను ల్యాబ్‌కు పంపడం జరిగింది. ఏదేమైనా ఆ వ్యాపారిపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలకు దారి తీస్తుందని ప్రజా సంఘాల నాయకులు,వామపక్ష పార్టీలు,రైతు,కార్మిక సంఘం నాయకులు చర్చించుకుంటున్నారు. సీజ్ చేసిన మందులు కూడా అక్కడ లేకుండ అమ్ముకున్నట్లు సమాచారం. అలాంటి దళారిపై అధికారులు చర్యలు ఇంకెప్పుడు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

**రిపోర్టు ఆధారంగా చర్యలు : ఏడిఏ గిరీష్**

బయోమందులు రిపోర్ట్ కోసం శాంపుల్స్‌లను తాడేపల్లి గూడెం 8,విశాఖ పట్నం 2,తిరుపతి 1 మొత్తం 11రకాల శాంపుల్స్‌లను ల్యాబ్‌లకు పంపాము. ఈ బయోమందులు ల్యాబ్ టెస్ట్‌లకు గాను డబ్బులు చెల్లించాలని రిటర్న్(వాపసు) రావడం జరిగింది. ఒక్కో టెస్ట్‌కు గాను రూ.11800లు డబ్బు చెల్లించాలని చెప్పడంతో ఇదే విషయం కమీషనర్‌కు పంపడం జరిగిందని కమీషనరేట్ నుంచి ఆదేశాలు వస్తే హైదరాబాద్ లోని ఎన్ఐపిహెచ్ఎం ల్యాబ్‌కు పంపడం జరుగుతుంది. ల్యాబ్ రిపోర్ట్ అనంతరం ఆ వ్యక్తిపై కేసు నమోదు అవుతుందని ల్యాబ్ రిపోర్టు రాలేనందున ఇప్పటివరకు పోలీస్ అధికారులు కేసు నమోదు చేయలేదని ల్యాబ్ రిపోర్టు ఆధారంగా కేసు నమోదు చేస్తాం.



(ఫైల్)

# కాళ్ళ పారాణి ఆరకముందే... కడతేర్చిన భర్త..!

**కర్నూలు క్రైమ్,మార్చి,14,ప్రభాతవార్త :** నగరంలోని చెన్నమ్మ సర్కిల్ సమీపంలో ఉన్న చింతలముని గణిగుంతల నగర్‌లో జంట హత్యల సంఘటన కలకలం రేపింది. చింతల మునినగర్ కు చెందిన హరిప్రసాద్ ఇళ్లిళ్ల తిరిగి ఇడ్లీ వ్యాపారం చేసేవాడు అతని కుమారుడు శ్రావణ్ కుమార్ తెలంగాణ వనపర్తికి చెందిన వధువు రుక్మిణితో మార్చి 1వ తేదిన పెద్దల సమక్షంలో వివాహం జరిపించారు.శ్రావణ్ కుమార్ హైదరాబాద్ లోని ఐసిఐసిఐ బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తున్నాడు ఈ మధ్యకాలంలో చిన్నపాటి సమస్యతో హైదరాబాద్ లోని కాంటినెంటల్ ఆసుపత్రిలో శ్రావణ్ కుమార్ శస్త్రచికిత్స చేయించున్నాడు.ఈ నేపథ్యంలో అత్త రమాదేవి మామ వెంకటేశ్వర్లు హైదరాబాద్‌లోని అల్లుడుని చూసేందుకు వెళ్లి ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ కావడంతో అతన్ని తీసుకుని కర్నూలులోని వరుడి గృహానికి చేరుకు న్నారు. అయితే గృహంలో జరిగిన తగాదాలో భర్త శ్రావణ్ కుమార్ తండ్రి హరిప్రసాద్‌లు కలిసి రుక్మిణి రమాదేవి వెంకటేశ్వర్లు పై కత్తితో దాడి చేసి పరారి అయ్యారు. దాడిలో రుక్మిణి (25) రమాదేవి(45)లు అక్కడికక్కడే మృతి చెందారు.తండ్రి వెంకటేశ్వర్లు ప్రాణాపాయ స్థితిలో ఉండగా చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యాశాలకు తరలించారు.సమాచారం తెలుసుకున్న వెంటనే కర్నూలు డిఎస్పీ కెవి మహేష్‌లు సిఐలు శంకరయ్య శ్రీనివాసులు ఎస్సైలు రామయ్య పెద్దయ్య నాయుడు సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

**తరువాయి..** జిల్లాకేంద్రాలకు తరలివెళ్లాయి. మాస్‌కాపీయింగ్‌కు పాల్పడితే విద్యార్థులను డిబార్ చేయడంతో పాటు ఇన్విజిలేటర్ మీద, నిర్వాహకులపై చర్యలు తీసుకునేందుకు అధికారులు ఆదేశాలు జారీచేశారు. జిల్లాలో 124 పరీక్ష కేంద్రాల్లో ఫస్టియర్ విద్యార్థులు 35,785 మంది, రెండవ సంవత్సరం విద్యార్థులు 40,849 మంది హాజరవుతున్నారు. అన్ని పరీక్ష కే ంద్రాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రానికి ఒకనిమిషం అలస్యమైనా విద్యార్థులను లోపలికి అనుమతించరని తెలిపారు. సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, చీఫ్, డిపార్టుమెంటల్, ఇన్విజిలేటర్లు పనిచేసే సిబ్బంది, విద్యార్థులు ఏవరుకూడ తీసుకురాకూడదు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు సహకరించాని అధికారులు కోరారు.

# గిడుగు రుద్రరాజును అరెస్టు చేయడం దారుణం



**ఆలూరు,మార్చి 14,ప్రభాతవార్త :** పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజును అరెస్టు చేయడం దారుణమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ మండిపడ్డారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అవినీతి బాగోతాలను మరియు ప్రజా సమస్యలపై శాంతియుతంగా రాష్ట్ర గవర్నర్‌కు వినతిపత్రాన్ని ఇవ్వడానికి రాజ్‌భవన్‌కు ర్యాలీగా వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,కార్య నిర్వాహక అధ్యక్షులు మస్తాన్‌వలి,కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. ఇది నియంతృత్వ పాలనకు నిదర్శనమని ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రజల సమస్యలు చెప్పుకోవడానికి వీలు లేకుండా పోయిందని జగన్ ప్రభుత్వం గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపికి ఓటమి ఖాయం

**- రాంకొండ సర్పంచ్ పాటిల్ హరిక**



**తుగ్గలి,మార్చి 14,ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపికి ఓటమి ఖాయమని రాంకొండ సర్పంచ్ పాటిల్ హరిక ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం రాంకొండ సర్పంచ్ పాటిల్ హరిక మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి పార్టీ బలపరిచిన అభ్యర్థులు అఖండ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని అన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి నాయకులు తమ ఉనికిని చాటుకునేందుకు ఎన్ని కష్టాలు పడినప్పటికీ సిఎం జగన్ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో వారు కనుమరుగై పోవాల్సిందేనని చమత్కరించారు. అదేవిధంగా రాబోయే 2024 ఎన్నికల్లో సిఎం జగన్‌ని మరోసారి రాష్ట్ర ప్రజలు గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని అలాగే పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మను మరోసారి గెలిపించేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. 2024ఎన్నికల్లో వార్ వన్‌సైడ్ అవుతుందన్నారు.

# ఆర్ఆర్ఆర్ చిత్రం ఆస్కార్ సాధించడంతో నందమూరి, మెగా అభిమానుల సంబరాలు



**హొళగుంద,మార్చి 14,ప్రభాతవార్త :** ఆర్ఆర్ఆర్ చిత్రం ఆస్కార్ అవార్డు సాధించడంతో మంగళవారం మండల కేంద్రమైన హొళగుందలోని స్థానిక బస్టాండ్‌లో నందమూరి,మెగా అభిమానుల కేక్‌కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జూనియర్ ఎన్‌టిఆర్ సేవా సమితి మండల అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్,మెగా అభిమాని భారతి సిమెంట్ ఫజల్‌సాబ్,ఆలూరు వార్త ఇంచార్జ్ విరుపాక్షిలు మాట్లాడుతూ ఆర్ఆర్ఆర్ చిత్రానికి ఆస్కార్ అవార్డు రావడం చాలా సంతోషకరమన్నారు. ఇలాంటి అస్కార్ అవార్డులు ప్రతిఒక్క ఇండియన్ హీరో తీసుకురావాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో జూనియర్ ఎన్‌టిఆర్,రామ్‌చరణ్‌లు మంచి సినిమాలు తీసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్‌టిఆర్ సేవా సమితి మండల ఉపాధ్యక్షులు పెద్దహ్యాట వీరేష్,9టివి రిపోర్టర్ సాయిభేష్,సర్పంచ్ తనయుడు పంపాపతి, తుంబళం సిద్దప్ప,పెద్దహ్యాట శ్రీరంగ,సిద్దు,దిద్ది తిక్కస్వామి,ఎల్లార్తి మహేష్, సాయి,అరుణ్,లక్ష్మన్న,ఎర్రిస్వామి,గోవిందు,రాజా,మల్లికార్జున,నందమూరి,మెగా అభిమానులు పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రలు వాడి నులిపురుగులను నిర్మూలిద్దాం

**- వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్**



**తుగ్గలి,మార్చి 14,ప్రభాతవార్త :** 1-19సం॥ల లోపు పిల్లలకు నులిపురుగులు శరీరంలోకి వెళ్లి వారి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయని దీంతో ఆల్బెండజోల్ మాత్రలు వాడి నులిపురుగులను నివారించవచ్చునని వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన తుగ్గలిలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా తుగ్గలిలోని జిల్లా పరిషత్ పాఠశాల, మండల ప్రజా పరిషత్ పాఠశాల,ఏఎస్ కళాశాల,సాధన విద్యా నికేతన్, అంగన్‌వాడి కేంద్రాల్లోని విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను మింగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం అన్నారు. పిల్లలు కిశోర బాలుల కడుపులోని నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం వల్ల రక్తహీనత, శారీరక,మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారని తెలిపారు. తుగ్గలిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 7500మంది పిల్లలకు గాను 7100మంది పిల్లలకు నులిపురుగుల మాత్రలను మింగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ మోహన్, నాగమ్మ,ఎంఎల్‌హెచ్‌పిఎస్ మరియు ఏఎన్ఎంలు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నభోజనంలో పోషకవిలువలు ఉండాలి

**- జగనన్న గోరుముద్ద పథకాన్ని అకస్మిక తనిఖీ**

నంద్యాల విద్య, మార్చి 14, ప్రభాతవార్త:రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న జగనన్న గోరుముద్ద పథకంలో నాణ్యమైన పోషకవిలువలున్న భోజనాన్ని అందించి మెను ప్రకారం పాటించాలని మండల విద్యాశాఖాధికారి ఎస్ బ్రహ్మం పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నభోజనాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. నిబంధనల మేరకు లెమన్ పులిహార, దొండకాయ చట్ని, ఉడకబెట్టిన గుడ్డు ఇవ్వాలని సూచించారు. విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో పాటు బ్రహ్మం కూడ భోజనాన్ని రుచిచుశారు. భోజనం నాణ్యతగా విద్యార్థులకు వడ్డించాలని, వంటమనుష్యులు పరిశుభ్రత పాటించాలని నిబంధనల మేరకు వ్యవహారించాలని సూచించారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యం కూడ ముఖ్యమని వారి కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఆదేశించిన మేరకు నులిపురుగుల వారోత్సవాల్లో భాగంగా పాఠశాలల్లో చదివే బాలబాలికలకు 173 మందికి అల్‌బెండజోల్ 400 ఎం.జి మాత్రలను విద్యార్థులకు పంపిణి చేశారు. భోజనం తిన్న తరువాత ఈ మాత్రలు విద్యార్థులకు నోటీలో వేశారు. పాఠశాలకు రాని విద్యార్థులకు ఈనెల 18వ తేదిన తిరిగి వేయాలని సూచించారు. ప్రతి అరు నెలలకోకసారి ఈమాత్రలు వాడడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అందరు బాగుండాలి - అందులో మనముండాలి

**- రామాలయంలో లక్ష తమలపాకుల హోమం మహోత్సవ కార్యక్రమం**



**నంద్యాల హాస్పటల్, మార్చి 14, ప్రభాతవార్త:** ప్రజల, భక్తుల సంక్షేమం కోసం సమాజాభివృద్ధి కోసం అందరు బాగుండాలి - అందులో మనముండాలి అనే నినాదంతో రామాలయంలో మంగళవారం లక్ష తమలపాకుల అర్చన,సిధూర అర్చన, ధూప దీప నైవేద్యం కార్యక్రమాన్ని శ్రీభగవత్‌సేవా సమాజ్ నిర్వాహకులు సముద్రాల సూరయ్య, వంకధార మధుసూధన్‌రావు, మాఘం గురుప్రసాద్, దేవరశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్వస్థిశ్రీ శుభకృత నామసంవత్సరం శశిర ఋతువు, పాల్గున బహుళ సప్తమిరోజు సంజీవనగర్ రామాలయంలో వెలసిన శ్రీభక్తాంజనేయస్వామికి ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాదస్వామి సుధీంద్రాచార్యులు అధ్వర్యంలో లక్ష తమలపాకుల హోమం, మహోత్సవం నిర్వహించారు. స్వామివారికి గణపతిపూజ, పుణ్యాహావహనం, కలశసాృపన, అగ్నిప్రతిష్ట, గణపతి నవగ్రహహోమం, పవమాన హోమం వంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈహోమం వల్ల భూత అనారోగ్య సంసార బాధలు, రుణ శత్రుబాధలు, ఆరి ్థకదోశం, ప్రయాణవాస్తు గ్రహదోశాలు తొలగబడతాయని పేర్కొన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ప్రతే ్యక పూజలు చేపట్టారు. రామాలయంలో చేపట్టిన ఈపూజకు పట్టణంలోని ప్రజలు హాజరయ్యారు. సమావేశంలో ఉప అర్చకులు పవనశర్మతో పాటు శ్రీభగవత్‌సేవా సమాజ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# సుబ్రమణ్యేశ్వరునికి ప్రత్యేక పూజలు



**మద్దికెర,మార్చి 14,ప్రభాతవార్త :** కలియుగ ప్రత్యక్ష దైవం కోరిన కోర్కెలు తీర్చే దేవుడు ఆరోగ్య ప్రధాత,సంతాన ప్రాప్తి శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం అర్చకులు స్వామి వారికి పంచామృతాభిషేకం, ఆకుపూజ,మహామంగళారతి తదితర విశేష పూజలు చేశారు. గ్రామస్తులు,భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి కాయ,కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ నిర్వాహకులు ఎస్ విజయప్రసాద్ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

# కుమార స్వామికి విశేష అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి14,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కొసం షష్టిని పురస్కరించుకొని దేవస్థానం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం,షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా)నిర్వహించబడింది.ఈ పూజ కార్యక్రమంలో ఏపి ఆటవిశాఖ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, ఈఓ లవన్న లు పాల్గొన్నారు.కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ,వ్యాపార,వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి.ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని,ప్రకృతివైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,జనులకు ఆయారారోగ్యాలు,అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం,సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోతము పారాయణలు చేసారు.అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ,వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

# అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ



**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి14,ప్రభాతవార్త :** శ్రీగిరి క్షేత్రంలో చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున(ఏ రోజుముందుగా వస్తే ఆరోజు)శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం.ఈ సంవత్సరం ఏప్రిల్ 11న ఈ కుంభోత్సవం నిర్వహించడం జరుగుతుంది.అమ్మవారికి సాత్వికబలి నిర్వహించేందుకు (కొబ్బరికాయలు, గుమ్మడికాయలు,నిమ్మకాయలు,మొదలగునవి సమర్పించడం)ఈ కుంభోత్సవం జరిపించడం అనవాయితి. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం.కాగా ఈ ఉత్సవాని ్న పురస్కరించుకోని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా మంగళవారంనాడు అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది.తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.

# శ్రీకృష్ణ విగ్రహ, ఆలయ ప్రతిష్ట వేడుకలను విజయవంతం చేయండి



**కర్నూలు న్యూసిటి, మార్చి 14, ప్రభాతవార్త:** నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాయలంలో మంగళవారం సమావేశమైన టిడిపి నాయకులు ఈనెల 17,18,19న నంద్యాల్లో జరగబోయే శ్రీకృష్ణ దేవాలయం మరియు విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన పత్రికలను తెలుగుదేశం పార్టీ బిసి సాధికార సమితి కన్వీనర్ వై నాగేశ్వర్‌యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు వలసల రామకృష్ణ, నాగేంద్ర,రవికుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు నారాయణరెడ్డి, రాజు, మహేష గౌడ్, నారాయణరెడ్డి, భరత్, ఈశ్వరయ్య, టిడిపి నాయకులు శ్రీకృష్ణభగవానుని భక్తులు పాల్గొని కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈసందర ్భంగా నాగేశ్వర్‌యాదవ్ మాట్లాడుతూ ఈనెల 17,18,19న నంద్యాలలో జరగబోయే శ్రీకృష్ణ దేవాలయం, విగ్రహ ప్రతిష్ట వేడుకలను కులమతాలకు అతీతంగా ప్రతిఒక్కరు హాజరై ప్రతిష్ట వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# నందీశ్వర స్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి14,ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయేదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు,వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు.తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

# శ్రీ బయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి14,ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం,అర్చనలను నిర్వహించడం జరిగింది.ముఖ్యంగా ఆగమసంప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది.క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు.ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు,దుష్టగ్రహపీడలు తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం,ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి.ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం,గంధోధకం,పుష్పోదకం,శుద్దజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

# ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



**దేవనకొండ,మార్చి 14,ప్రభాతవార్త :** జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం దేవనకొండ పిహెచ్‌సి పరిధిలోని కెజిబివి,ప్రభుత్వ జూనియర్ కళాశాల,ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నందు ఆల్బెండజోల్ 400ఎం.జి మాత్రలు పంపిణీ చేసినట్లు జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ భాస్కర్, దేవనకొండ వైద్యాధికారి రేష్మలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మొత్తం 16449మంది పిల్లలకు గాను 15748మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ భాగ్యలక్ష్మి,హెల్త్‌ఎడ్యుకేటర్ ఈశ్వరయ్య, సూపర్‌వైజర్‌లు హనుమంతమ్మ,ఉమాభాయి,రామ్మోహన్,శ్రీధర్, ఎంఎల్‌హెచ్‌పి మంజుభార్గవి,ఏఎన్ఎం వెంకటమ్మ,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండ చూస్తాం

**- సర్పంచ్ చలవాది రంగమ్మ**



**హొళగుంద,మార్చి 14,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో తాగునీటి సమస్య తలెత్తకుండ చూస్తామని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్‌లు అన్నారు. మంగళవారం గ్రామంలోని స్థానిక బస్టాండ్ పైపు లీకేజి కావడంతో గమనించిన స్థానికులు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌కు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్,సర్పంచ్ తనయుడు పంపాపతిలు మరమత్తులు చేయించారు. ఈ సందర్భంగా స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వేసవికాలం కావడంతో ప్రజలు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండ ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే గ్రామంలో ఎక్కడైనా తాగునీరు,పారిశుద్ధ్యం,వీధిదీపాల సమస్యలుంటే వెంటనే కార్యదర్శి,సర్పంచ్ దృష్టికి తీసుకెళ్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది గోపాల్,యల్లప్ప,రమేష్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 'నులి పురుగుల నివారణతో రక్తహీనత నుండి విముక్తి ..'



**కొలిమిగుండ్ల, మార్చి 14, ప్రభాతవార్త :** నులి పురుగుల నివారణతో విద్యార్థులకు అనేక లాభాలు కలుగుతాయని కొలిమిగుండ్ల ప్రభుత్వ వైద్యశాల డా.రాజ్‌కుమార్ పెర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన కొలిమిగుండ్ల అంగన్‌వాడీ సెంటర్, ప్రభుత్వ పాఠశాలల్లో నులి పురుగుల నివారణ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. నులి పురుగుల నివారణతో విద్యార్థులకు రక్తహీనత నుండి విముక్తి లభిస్తుందని, రోగ నిరోధక శక్తి పెరుగుతు ఒదని, పోషకాహారం శరీరానికి సక్రమంగా అందుతుందని పెర్కొన్నారు. ప్రతి విద్యార్థి నులి పురుగుల నివారణ మాత్రలను తప్పక తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సిసిఐ ద్వారా పత్తిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి



**ఆలూరు,మార్చి 14,ప్రభాతవార్త :** సిసిఐ ద్వారా పత్తిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని తెలుగు రైతు కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారన్నారు. అకాల వర్షాల వల్ల పత్తి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. శనగలను కూడా రైతుభరోసా కేంద్రాల్లో నామమాత్రంగా కొనుగోలు చేస్తున్నారని పూర్తిస్థాయిలో రైతులు పండించిన శనగలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థికంగా చితికిపోయిన రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేయాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఆలూరు ప్రాంతంలో బ్రతుకుతెరువు కోసం రైతులు వలసలు వెళ్తున్నారన్నారు. వేసవి సమీపిస్తుండడంతో తాగునీటి ఎద్దడి లేకుండ ముందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కుందనగుర్తి సర్పంచ్ పురుషోత్తం, టిఎన్‌టియుసి జిల్లా నాయకులు నాగరాజు,పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్,మాజీ సర్పంచ్ వెంకటేష్,టిడిపి నాయకులు జిలాని,తెలుగు యువత నాయకులు ఉరుకుందు,ఈరన్నలు పాల్గొన్నారు.

# పల్లెదొడ్డిలో సుంకులమ్మ దేవర ఉత్సవాలు



**దేవనకొండ,మార్చి 14,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పల్లెదొడ్డి గ్రామంలో వెలసిన శ్రీ సుంకులమ్మ, లింగమయ్య స్వామి దేవర ఉత్సవాలు మంగళవారం వైభవంగా జరిగాయి. ప్రతి మూడేళ్లకు ఒకసారి గ్రామంలో వెలసిన సుంకులమ్మకు ప్రతి ఇంటి నుంచి నియమనిష్టలతో ఆడపడుచులు నైవేద్యాన్ని తయారు చేసి బోనకుండ నెత్తిన పెట్టుకుని దేవాలయం వరకు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. ప్రతి బోనంకుండతో పాటు అమ్మవారి మొక్కుగా పొట్టేళ్లను, మేకపోతులను బలిదానం చేసి వారి కోరికలను తీర్చుకుంటారు. ఈసారి సుంకులమ్మ దేవర,లింగమయ్య దేవర ఉత్సవాలు మునుపటికంటే ఈసారి వైభవంగా జరుపుకున్నారు. ఈ దేవర ఉత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పత్తికొండ రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి,ఎస్ఐ భూపాలుడుతో పాటు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

**- ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్**

**హొళగుంద,మార్చి 14,ప్రభాతవార్త :** నేటి నుండి జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ శశికుమార్,డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ సంజప్పలు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ 15న నేడు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతాయన్నారు. విద్యార్థిని,విద్యార్థులు 8.30గంటలకు కళాశాల గేట్ లోపల ఉండాలని సూచించారు. 9గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించమన్నారు. నేడు ఫస్ట్‌ఇయర్ తెలుగు,హింది,కన్నడ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. 220మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. పరీక్ష సమయంలో 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. కమీషనర్ ఆదేశాల మేరకు అత్యంత పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# కర్ణాటక భక్తులకు అన్నదానం



**కర్నూలు రూరల్,మార్చి 14,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గార్గేయపురం గ్రామంలో కర్నూలు - గుంటూరు ప్రధాన రహదారి పక్కన ఉన్న బ్రహ్మంగారి మఠం దేవాలయంలో పాదయాత్రగా శ్రీశైలం వెళ్తున్న కర్ణాటక భక్తులకు మంగళవారం అన్నదానం ఏర్పాటు చేశారు. కర్ణాటకలోనిఇ బళ్లారి ప్రాంతానికి చెందిన వీరభద్రగౌడ్,గార్గేయపురం బ్రహ్మంగారి మఠం నిర్వాహకుడు వెంకట శివుడు ఆధ్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. శ్రీశైలం వెళ్లే శివ భక్తులకు నిత్య అన్నదానం,ఎల్లవేళల వైద్య సదుపాయం,వసతి సదుపాయం సేవలు అందించబడతాయని మఠం నిర్వాహకుడు వెంకటశివుడు తెలిపారు.

# నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

**మద్దికెర,మార్చి 14,ప్రభాతవార్త :** జాతీయ బాల స్వాస్థ కార్యక్రమంలో భాగంగా మద్దికెర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ నాగేష్,డాక్టర్ శ్రీలక్ష్మిల ఆదేశాల మేరకు మంగళవారం అన్ని సచివాలయాల్లోని స్కూల్స్,అంగన్‌వాడి కేంద్రాల్లో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పిల్లలకు మాత్రలు పంపిణీ చేసి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్‌బాబు,పబ్లిక్ హెల్త్ నర్స్ సరస్వతి,హెల్త్ సూపర్‌వైజర్లు సూర్యనారాయణ,కృష్ణమ్మలు పర్యవేక్షించారు. సచివాలయ హెల్త్ సెక్రటరీలు లక్ష్మీదేవి,అంజలి,హెల్త్ ప్రొవైడర్లు,ఆశా,ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న జడ్జి

**ఆత్మకూరు, మార్చి 14, ప్రభాతవార్త:** పట్టణంలోని స్నేహా స్టడీ సర్కిల్ నందు ఆత్మకూరు జూనియర్ సివిల్ జడ్జి తేజసాయి విద్యార్థులకు న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో జడ్జి విద్యార్థులకు మోటార్ ప్రమాదాల చట్టాలు, మహిళా చట్టాల గురించి వివరిస్తు చట్టాలను ఉపయోగించుకొని జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎలా పరిష్కరించు కోవాలి అనే అంశంపై వివరించారు. ఈ సదస్సులో న్యాయ వాదులు శ్రీధర్, మానిక్యరావు, హుశేన్‌మియ్య, అకాడమి డైరెక్టర్ ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## వార్తకు స్పందన..
## ఇళ్ల స్థలాలకు హద్దులు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు



హద్దులు ఏర్పాటు చేస్తున్న అధికారులు

**మద్దికెర, మార్చి 14, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో ఉండడానికి ఇళ్లు లేని నిరుపేదలకు 18సం॥ల కల నెరవేరేనా..అనే కథనం గత నెల 27వ తేదీన వార్త దినపత్రికలో ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. వార్త పత్రికలో ప్రచురితమైన ఈ కథనానికి అధికారులు స్పందించి హెచ్‌పి పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న స్థలంలో ప్రతిఒక్క నిరుపేద కుటుంబానికి ఒకటిన్నర సెంటు ప్రకారం రెవెన్యూ అధికారులు మంగళవారం హద్దులు ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో వివిధ కారణాలతో వాయిదా పడ్డ స్థలాలు పంపిణీ కార్యక్రమానికి త్వరలోనే ముగింపు పడనుందని రెవెన్యూ అధికారులు అంటున్నారు.

**స్థలాలు దోచుకోవడానికే ఈ పన్నాగం :- టిడిపి**

గతంలో జగనన్న కాలనీలో బిసి వర్గంలో ఒకే కుటుంబానికి చెందిన అత్యంత జనాకర్షణ గల వ్యక్తి వారి కుటుంబానికి 4ప్లాట్లు తీసుకున్న ఘనత వైసిపిలో ఉన్నది. ఇప్పుడు కూడా ఆ పన్నాగం పడడానికే వైసిపి వ్యూహ రచనలు రూపొందిస్తుందని టిడిపి వారు అంటున్నారు. ఇల్లు లేని నిరుపేదల సమాచారం సేకరించకుండానే ఇంటి పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టామంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. అధికారులు ఎందుకు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు ప్రమోషన్లు వస్తాయనా..లేక లక్షలు చేతులు మార్చుకోవడానికా..అర్థం కావడం లేదని టిడిపి వారు అంటున్నారు. అలాగే ఎస్‌సి కాలనీకి చెందిన ఒక వ్యక్తి రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేయడాన్ని వీడియో తీస్తుండడంతో ఆ వ్యక్తిని స్థానిక పోలీసులు స్టేషన్‌కి తీసుకెళ్లడం జరిగింది.

## హోంగార్డు కుటుంబానికి ఆర్థికసాయం అందించిన జిల్లా ఎస్పీ



మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న జిల్లా ఎస్పీ

**నంద్యాల క్రైం, మార్చి 14, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా యూనిట్‌లో విధులు నిర్వహిస్తు మరణించిన హోంగార్డు రాజశేఖర్ కుటుంబానికి ప్రభుత్వం నుండి అందిన ఆర్థికసాయాన్ని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి మంగళవారం అందజేశారు. గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ కింద రూ.10.25 లక్షలు చెక్‌ను రాజశేఖర్ భార్య కె వెంకటలక్ష్మమ్మకు పోలీస్ కారా ్యలయంలో ఎస్పీ అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధుల్లో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ కుటుంబాలను అదుకునేందుకు తాము ఎల్లవేళల ముందుంటామన్నారు. ఏదైనా ఇబ్బందులు వుంటే తనదృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరించేందుకు తనవంతు కృషిచేస్తానని ఎస్పీ తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ రమణ, ఆర్మ్‌డు రిజర్వుడు పోలీస్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, ఏఒ నిజాముద్దీన్, సూపరింటెండెంట్ ఖాదర్‌వలి, రిజర్వు పోలీస్ ఇన్‌స్పెక్టరు సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు రైలు కింద పడి వ్యక్తి మృతి

**ఆదోనిలీగల్, మార్చి14, ప్రభాతవార్త ;** ఈనెల 13వ తేదీన కోసిగి రైల్వే స్టేషన్ సమీపంలో 522/35 కి.మీ. వద్ద రైలు (16594) నుంచి ప్రమాదవశాత్తు సాలిదిలీప్(35) జారి కింద పడి మృతిచెందినట్లు జీఆర్‌పీ ఎస్ఐ రామస్వామి తెలిపారు. మృతుడిది కృష్ణా జిల్లా మువ్వ మండలంలోని నిడుమోలు గ్రామం అని చెప్పారు. మృతుడు రాయచూరు నుంచి గుంతకల్‌కు వెళ్తూ ఉండగా కోసిగి రైల్వే స్టేషన్‌లో ఆగిన రైలు నుంచి కిందకు దిగి మద్యం మత్తులో తిరిగి మరలా రైలు ఎక్కుతుండగా కాలు జారి పట్టాలపై పడి మృతిచెందాడన్నారు. అతని వద్ద కర్ణాటకకు సంబంధించిన రెండు టెట్రా 90 ఎం.ఎల్. ప్యాకెట్లు ఉన్నాయన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదోనికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పెరు. జీఆర్‌పీ ఎస్ఐ రామస్వామి వెంట ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ వీరేష , హెడ్‌కానిస్టేబుళ్లు ఎం.శ్రీనివాసులు, సర్వేశ్వరరావు ఉన్నారు.



మృతదేహాన్ని పరిశీలిస్తున్న రైల్వే పోలీసులు

# వైభవంగా శ్రీలక్ష్మీమాధవుల రథోత్సవ

**- స్వామి సన్నిధిలో హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ దంపతులు ప్రత్యేక పూజలు - భారీగా కదిలొచ్చిన జనం**

**కోడుమూరు, మార్చి 14, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో వెలసిన శ్రీలక్ష్మీమాధవుల బ్రహోత్సవాలలో భాగంగా మంగళవారం సాయంత్రం జరిగిన రథోత్సవ వేడుకలు వైభవంగా సాగాయి. గత మూడేళ్లుగా ఇక్కడ జరిగే గోరంట్ల మాధవుని బ్రహోత్సవాలకు హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ సతీసమేతంగా హాజరవుతున్నారు. ఈఏడాది కూడా స్వామి సన్నిధికి చేరుకొని భక్తి శ్రద్దలతో విశేషంగా పూజలు గావించారు. ఎంపి రాక సందర్భంగా ఆలయ ధర్మకర్తలు ఎంపి మాధవ్‌కు పూర్ణకుంభ మేళాలతో స్వాగతం పలికారు. గత 15 రోజుల పాటు శ్రీస్వామి బ్రహోత్సవ వేడుకలు ఘనంగా జరుగాయి. ఆలయ కార్యనిర్వహణ అధికారుల పర్యవేక్షణలో జరిగిన లక్ష్మీమాధవుల జాతర ఉత్సవాలు ఈ ఏడాది అంబరానంటాయి. కర్నూలు జిల్లాలోనే ఎంతో ప్రసిద్ధి గాంచిన గోరంట్ల మాధవుల జాతర ఉత్సవాలకు ఈ ఏడాది కూడా జనం పొటెత్తారు. ఈ బ్రహోత్సవాలల్లో గ్రామ సర్పంచ్ బాలక్రిష్ణ, ఆలయ కమిటి చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొని జాతర ఉత్సవాల నిర్వహణా కార్యక్రమాలను నిర్వహించారు. బ్రహోత్సవాలకు కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, టీడీపీ యువనేతలు కోట్ల రాఘవేంద్రారెడ్డి, కోట్ల కౌశిక్‌రెడ్డిలు పాల్గొని స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. రథోత్సవ వేడుకలు తిలకించేందుకు జిల్లాలోని ఆయా గ్రామాల నుంచి భారీగా జనం కదిలొచ్చారు. గ్రామ పెద్దలు తిరుమలనాయుడు, దుబ్బన్న పాల్గొన్నారు.



# రాళ్లకొత్తూరు తాండాలో ఘనంగా పెద్దమ్మ జాతర



పెద్దమ్మకు పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**బనగానపల్లె, మార్చి14, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని రాళ్లకొత్తూరుతాండా గ్రామస్తులందరూ కలిసి పెద్దమ్మ జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నియోజకవర్గ వైసీపీ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు గ్రామ వైసీపీ నాయకుల ఆహ్వానం మేరకు జాతరకు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి గ్రామ వైసీపీ నాయకులు పెద్దఎత్తున మేళతాళాలతో, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వైసీపీ నాయకులు, కాటసాని అభిమానుల పిలుపు మేరకు వారి స్వగృహాలకు వెళ్లి వారు అందించిన తేనేటి విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలోని ప్రజలందరూ అదే విధంగా ఆంధ్రరాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు బాగా పండి రైతులు ఆనందంగా ఉండాలని ఆ అమ్మవారిని కోరుకోవడం జరిగిందని తెలిపారు. అదే విధంగా అమ్మవారి కరుణకటాక్షాలు నియోజకవర్గంలోని ప్రజలందరి మీద ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తమ్ముడపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ యన్నం వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్ మధునాయక్, ఈశ్వర్‌నాయక్, ఉమ్మడి జిల్లాల ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు గోపవరం గోపాల్‌రెడ్డి, రాళ్లకొత్తూరు తాండా వైసీపీ నాయకులు గోవిందు నాయక్, లక్ష్మ నాయక్, దేవనాయక్, వెంకటేష్ నాయక్, బాలుడు నాయక్, తుకారాంనాయక్, కుమార్ నాయక్, రాళ్లకొత్తూరు గ్రామ వైసీపీ నాయకులు మల్లిరెడ్డి, శివుడు, సుబ్బారెడ్డి, రాళ్లకొత్తూ రు, రాళ్లకొత్తూరు తాండా గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్ద ఒక్క కాన్పు కూడా జరగకూడదు ; డీసీహెచ్‌ఎఫ్ జఫరుల్లా

**మిడుతూరు, మార్చి14, ప్రభాతవార్త ;** ప్రభుత్వం అధునాతన సౌకర్యాలతో ఆస్పత్రులను ఏర్పాటు చేసిందని, ఇంటి వద్ద ఒక్క కాన్పు కూడా జరగకుండా, ఆస్పత్రిలోనే కాన్పులు జరిగేలా మన సేవలు విస్తరించాలని ఆస్పత్రికి వచ్చిన పేషెంట్లను అతిథులుగా భావించి సర్వీసు చేయాలని అప్పుడే మన పనికి గుర్తింపువస్తుందని డీసీహెచ్‌ఎఫ్ జఫరుల్లా అన్నారు. మండలకేంద్రమైన మిడుతూరులోని సీహెచ్‌సీలో 100 కాన్పులు, 300 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగిన సందర్భంగా వైద్యబృందం కేకు కట్ చేసి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ఆస్పత్రి చరిత్రలో 15 సంవత్సరాల్లో రికార్డుస్థాయిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, కాన్పులు చేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచారన్నారు. ముఖ్యంగా మన చుట్టుపక్కల ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్లతో సమన్వయ పరుచుకుని సర్వీసు చేస్తే అందరికీ మంచిపేరు వస్తుందన్నారు. ఆశావర్కర్లు, ఏఎన్ఎంల సైన్యం మనకుందని, ఒకరికొకరు సహకరించుకోవాలన్నారు. ఆస్పత్రికి వచ్చే వేళలో సమయపాలన పాటించాలన్నారు. అలా చేయలేదంటే మనమంతా విధుల పట్ల నిర్లక్ష్యం వహించినట్లే అనుకోవాలన్నారు. ఆస్పత్రికి మంచిపేరు వస్తే మరిన్ని సేవలు పెరుగుతాయన్నారు. ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి వైద్యసేవలు చేయించుకుంటే మన పనే మనకు గుర్తింపు తెప్పిస్తుందని, ఆస్పత్రికి సక్రమంగా రారు అనే చెడ్డ పేరు రాదన్నారు. క్రమశిక్షణతో ఎంతో అవసరం అని పదిమందిలో ఎవరో ఒకరు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఆ ప్రభావం మనపై



మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి జఫరుల్లా

పడకుండా సిబ్బంది ఐక్యమత్యంగా కలిసి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతేగాకుండా మన ఆస్పత్రి నుంచి సర్వీసు పొంది వెళ్లిన వారిని కూడా అప్పుడప్పుడు మనం క్షేమ సమాచారం అడిగి తెలుసుకుంటే మనపట్ల వారికి గౌరవం పెరుగుతుం దన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేయడం అదృష్టంగా భావించాలని ప్రజలు ట్యాక్స్ రూపంలో కట్టిన డబ్బుతోనే మనమంతా ఉన్నత చదువులు అభ్యసిస్తున్నామని, వారికి సర్వీసు చేసినప్పుడు పడే తృప్తి ఏ ఇతర ఉద్యోగికి ఉండదని మనలను ప్రజలు దేవుళ్లుగా భావిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాయుడు, సుగుణ, తిరుపతయ్య, శారద, వంశీ, సుజాత, నాయక్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొలగవల్లిలో నౌనేపాటయ్య స్వామి హుండీ చోరీ



**ఆలూరు రూరల్, మార్చి 14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మొలగవల్లి గ్రామంలో రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న నౌనేపాటయ్య స్వామి గుడిలో సోమవారం రాత్రి హుండీ పగలగొట్టి చోరీ చేయడం జరిగింది. హుండీలో దాదాపుగా రూ.1లక్షపైన ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న కమిటీ సభ్యులు మొలగవల్లి గ్రామ సర్పంచ్ మోహన్‌రాజు, కొట్టాల గ్రామ సర్పంచ్‌కు, జొహరాపురం గ్రామ సర్పంచ్ నెల్లూరప్పకు తెలుపగా ఈ ముగ్గురు సర్పంచ్‌లు ఆలూరు పోలీస్‌స్టేషన్ ఎస్ఐ నాయక్‌కి సమాచారం ఇవ్వడం జరిగింది. ఎస్ఐ నాయక్, ఏఎస్ఐ, కానిస్టేబుళ్లు దేవాలయానికి వెళ్లి అక్కడ స్థానికులను విచారించి సంఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ నాయక్ మాట్లాడుతూ ఈ దేవాలయానికి కచ్చితంగా రాత్రిపూట వాచ్‌మెన్ నియమించాలని అలాగే సిసి కెమెరాలు అమర్చాలని ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులకు తెలిపారు. ఇందుకు తమవంతు సహాయంగా ఎస్ఐ నాయక్ వాచ్‌మెన్‌కు ప్రతి నెల రూ.1000లు ఇస్తానని చెప్పడం జరిగింది. అలాగే మూడు గ్రామాల సర్పంచ్‌లు కూడా ఒక్కో సర్పంచ్ రూ.500లు చొప్పున నెలకు రూ.1500లు తమవంతుగా ఇస్తామని తెలియజేశారు. కమిటీ సభ్యులు ఒకరు రూ.500లు ఇస్తామని, ఇంకొకరు సిసి కెమెరాలు అమరుస్తామని చెప్పారు. ఇక నుంచి వారం వారం హుండీని లెక్కింపు చేయాలని వచ్చిన డబ్బును బ్యాంకులో జమ చేయాలన్నారు. ఈ చోరీ చేసిన నింధితులను త్వరలోనే పట్టుకుని సొమ్మును రికవరీ చేయిస్తామని ఎస్ఐ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం లేక విద్యార్థుల ఇబ్బందులు

**- ట్రాక్టర్‌లో ప్రయాణిస్తూ పాఠశాలకు చేరుకుంటున్న విద్యార్థులు**



**కౌతాళం, మార్చి14, ప్రభాతవార్త ;** ఏపీఎస్ఆర్‌టీసీ బస్సు సర్వీసులు మారుమూల ప్రాంతాలకు లేకపోవడంతో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన సమయానికి గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఆటోలు, ట్రాక్టర్‌లు, బైకులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో విద్యార్థుల చదువు ఆగమ్యగోచరంగా మారింది. వివరాల్లోకి వెళితే....కౌతాళం మండలంలోని బాపురం, దమ్ములదిన్నె, అగసలదిన్నె, లింగాలదిన్నె గ్రామాలకు గత 40 రోజులుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో కౌతాళంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యార్థులు రావడానికి చాలా ఇబ్బందిగా మారింది. ఆయా గ్రామస్తులు కూడా కాలిబాట పట్టారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు, నాయకులకు తెలపగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామాల ప్రజలు, విద్యార్థులు వాపోయారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి విద్యార్థుల పాఠశాల సమయానికి బస్సు సర్వీసులను నడపాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. లేనిపక్షంలో తమ పిల్లల చదువులో వెనకబడే పరిస్థితి నెలకొందని వాపోయారు.

## సొంత పార్టీ జడ్పీటిసి, ఎం.టి.సి.లకు సైతం ఓటుకు డబ్బులు ఇచ్చిన ఘనత సి.యం.దే



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న గౌరు

**నందికొట్కూరు, మార్చి 14, ప్రభాతవార్త:** తన సొంత పార్టీ వై.యస్.ఆర్.సి.పి. నుండి గెలిచిన జడ్.పి.టి.సి. ఎం.పి.టి.సి., కౌన్సిలర్లు, సర్పంచులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు వేస్తారో లేదో అని కోట్ల రూపాయలు పంపిణి చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని నంద్యాల పార్లమెంట్ టి.డి.పి.నాయకులు గౌరు వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఓటుకు వైకాపా జడ్పీటిసిలకు రూ.1.50లక్షలు, ఎం.పి.టి.సి.లకు రూ.లక్ష, కౌన్సిలర్లుకు, సర్పంచులకు రూ.50 వేలు చొప్పున అధికార పార్టీ ఇచ్చిందని, అలాగే పట్టభద్రులకు రూ.2 వేలు, ఉపాధ్యాయులకు రూ.5 వేలు పంపిణీ చేసిందని అయిన ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతతో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుస్తారని ఆయన తెలిపారు. 13వ తేదీ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూతుల వద్ద అధికార పార్టీ నాయకులు స్వేచ్చగా ఓటర్లను ప్రభావిత చేస్తు డబ్బుల పంపిణీకి పాల్పడ్డారని, బూతుల వద్ద స్వేచ్ఛగా తిరుగుతు ఓటర్లను ప్రభావితం చేసేందుకు వెనుకాడలేదని ఆయన తెలిపారు. ఏది ఏమైన అధికార పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయిందని 2024లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడం ఖాయం అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు షకీల్‌అహ్మద్, ఐ.టిడిపి ముర్తుజావలి, లీగల్‌సెల్ నాయకులు జాకీర్‌హుశ్శేన్, తెలుగు యువత నాయకులు మద్దిలేటి, కళాకర్, నిమ్మకాయల రాజు, ప్రభుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాతిస్థంభం మీదపడి యువకుడు మృతి



**మంత్రాలయం, మార్చి 14, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని సు ంకేశ్వరి క్రాస్ వద్ద రాతిస్థంభం మీదపడి ఓ యువకుడు మృతి చెందినట్లు మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు మంగళవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు ఆదోని మండలం ఆరేకల్లు గ్రామానికి చెందిన వరలక్ష్మి గ్రానైట్ ఫ్యాక్టరీ నుండి సు ంకేశ్వరి గ్రామానికి రాతి స్థంభాలను ఓ లారీలో వేసుకొని వచ్చారు. అయితే రాత్రి సమయంలో లారీ సుంకేశ్వరి వెళ్ళడానికి లారీ క్రాస్ అయ్యే సమయంలో లారీ టైరు పంక్చర్ అయ్యింది. లారీ టైర్ చేంజ్ చెయ్యడానికి లారీలో ఉన్న కౌతాళం మండలం లింగాలదిన్నె గ్రామానికి చెందిన వడ్డే వెంకోబ, సరోజమ్మల కుమారుడు మంజునాథ్(18) అనే యువకుడు లారీకి ఉన్న తాడును తొలగించడంతో ఒక్కసారిగా రాతిస్థంభం యువకునిపై పడడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. యువకుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## లక్ష్మీమాధవుల స్వామి సన్నిధిలో కోట్ల హర్ష పూజలు



పూజలు చేస్తున్న కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

**కోడుమూరు, మార్చి 14, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో వెలిసిన శ్రీలక్ష్మీమాధవుల బ్రహోత్సవాల సందర్భంగా మంగళవారం కోడుమూరు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి స్వామి వార్ల సన్నిధిలో ప్రత్యేక పూజలు గావించారు. ప్రతి ఏటా శ్రీ స్వామి సన్నిధిలో కోట్ల కుటుంబం భక్తి శ్రద్దలతో పూజలు గావించడం అనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. ఈ ఉత్సవాల సందర్భంగా కోట్ల హర్ష ఆలయంలో విశేషంగా పూజలు చేశారు. ముందుగా ఆయనకు ఆలయ ధర్మకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈయన వెంట కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి, వైకాపా నాయకులు రవికుమార్‌రెడ్డి, కరెంట్ మల్లారెడ్డి, జీతూరి ప్రసాద్‌లు ఉన్నారు.

## సేవాలాల్ మారెమ్మ జాతరకు హాజరైన మాజీ ఎమ్మెల్యే బీసీ



**బనగానపల్లెరూరల్, మార్చి14, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం రాళ్లకొత్తూరుతాండా గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు సేవాలాల్ మారెమ్మ జాతరకు మంగళవారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి గ్రామానికి చేరుకోగానే గ్రామ టీడీపీ నాయకులు పూలమాలలతో సత్కరించి పూలవర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి జాతరలు నిర్వహించడం వల్ల సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి రైతులు సుఖసంతోషాలతో ఉంటారని అలాగే గ్రామం అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రజలతోపాటు నియోజకవర్గ ప్రజల సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అమ్మవారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురాహనుద్దీన్, వార్డుమెంబర్ టిప్‌టాప్ కలాం, టీడీపీ నాయకులు నుశి విష్ణువర్ధన్‌రెడ్డి, తమ్ముడపల్లె శివరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పీఏ మురళీమోహన్‌రెడ్డి, గుళ్లదుర్తి హరి తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్ర భక్త బృందాలతో సమన్వయ సమావేశం



భక్తబృందాలతో సమావేశం నిర్వహిస్తున్న అదికారులు

**శ్రీశైలంప్రాజెక్టు, మార్చి14, ప్రభాతవార్త :** ఈ నెల మార్చి19 వ తేది నుండి ఉగాది మహోత్సవాలు ప్రారంభం కానున్న నేపధ్యాంలో కర్ణాటక, మహారాష్ట్ర పాదయాత్ర భక్త బృందాలతో, స్వచ్ఛంద సేవాసంస్థలతో రెండవ విడతగా దేవస్థానం పరిపాలన భవనంలో సమన్వయ సమావేశంను దేవస్థానం ఏసి, సహయ కార్యనిర్వహణాదికారి హరిదాసులు సంయుక్తంగా నిర్వహించారు. మొదటి విడత సమావేశంగా 5 వతేదినాడు బాగల్‌కోట్ జిల్లా రబ ్కవిలోసమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సుదీర్ఘముగా జరిగిన ఈ సమావేశంలో ఉత్సవ సంబంది పలు అంశాలు కూలంకుషంగా చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో ఆదికారులు మాట్లడుతూ ఉగాది ఉత్సవాలలో అయిదురోజులపాటు భక్తులందరికి శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుందని ఉత్సవరోజులలో శ్రీస్వామివారి స్పర్శదర్శనానికి అవకాశం ఉండదని స్పష్టం చేసారు. ఈ విషయంను భక్త బృందాల ప్రతినిధులు భక్తులకు అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా భక్తులు సేద తీరేందుకు ఆరుబయలు ప్రదేశాలలో చలువపందిళ్లను వేయడం జరిగిందన్నారు. క్యూలైన్లలో నిరంతరం భక్తులకు మంచీనీరు, అల్పాహారం, అందిచడం జరుగుతుందని చెప్పారు. ఈ వితరణకు స్వచ్ఛందసేవకులను సేవలను అందించాలన్నారు. క్షేత్రపరిదిలో పలుచోట్ల వైద్యశిబిరాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. స్వచ్ఛంద సేవకులకు సేవా ప్రదేశాల కేటాయింపుల్లో పారదర్శకత కోస ం గతంలో విధంగానే లాటరీ పద్దతిలో సేవా ప్రదేశాలను కేటాయించడం జరుగుతుందన్నారు. ఉగాది మహోత్సవాలను సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు.

## శాసన మండలిలో ఉప నాయకుడిగా బి టి నాయుడు



**కర్నూలు న్యూసిటి, మార్చి 14, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అదేశాల మేరకు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో తెలుగుదేశం పార్టీ ఉప నాయకుడిగా (డిప్యూటి లీడర్) బి టి నాయుడును నియమించారు. ఇందుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడుకు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు, పార్లీ ఫ్లోర్ లీడర్ యనమల రామకృష్ణుడుకు, సహచర శాసన మండలి సభ్యలకు బి టి నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. శాసన మండలిలో తెలుగుదేశం పార్టీ తరుపున ఉప నాయకుడిగా (డిప్యూటి లీడర్) ప్రజల పక్షాన సమస్యలు ప్రస్తావించి వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా పాటుపడతానని పార్టీ నాపై ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

## కూలీల డబ్బు విషయంలో ఘర్షణ - ఒకరు మృతి

**నంద్యాల, మార్చి 14, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలోని ఆళ్లగడ్డ సబ్ డివిజన్‌పరిధిలో మండల కేంద్రమైన రుద్రవరంలో కూలీల విషయంపై వాగ్వివాదం మొదలై ఘర్షణ చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రుద్రవరంలోని బెస్త కాలనీలో అత్తాకోడళ్లు అయిన మల్లేశ్వరమ్మ, వెంకటలక్ష్మమ్మల మధ్య కూలీల డబ్బుల విషయంలో వాగ్వివాదం మొదలైంది మల్లేశ్వరమ్మ భర్త తిరుపతయ్య డబ్బుల విషయం అడుగుతుండగా బావమర్ది మల్లేశ్వరుడు జోక్యం చేసుకోవడంతో ఘర్షణకు దారితీసింది. ఈఘర్షణలో కర్రలతో బావపై మల్లేశ్వరుడు దాడిచేయగా తలకు తీవ్ర గాయాలు అయిన తిరుపతయ్య (35) అక్కడికక్కడే తీవ్రంగా రక్తస్రావం జరిగింది. ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించగా కోలుకోలేక మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.